# జాతిపితకు ఘన నివాళులు

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ఆయన అహింసా మార్గంలో చేసిన పోరాటాన్ని వక్తలు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరీ గాంధీ మార్గంలో నడుచుకోవాలని సూచించారు. భారత దేశానికి గాంధీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్


పిట్లంలో ..


ఎల్లారెడ్డిలో .. కాంగ్రెస్ నాయకులు


బిచ్కుందలో..


తాడ్వాయి మండలం దేమికలాన్‌లో..


ఎల్లారెడ్డిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సురేందర్


సంగంలో .. నస్రుల్లాబాద్ ఎంపీపీ పాల్త్య విఠల్


జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో..


కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో..


లింగంపేటలో..


దేవునిపల్లిలో.. కౌన్సిలర్లు, తదితరులు


భిక్కనూరు ఎంపీడీవో కార్యాలయంలో..


నాగిరెడ్డిపేట మండలం కిచ్చన్నపేటలో..


తున్కిపల్లిలో..


దోమకొండలో..


మాచారెడ్డి మండలం అక్కాపూర్‌లో..


తుజాల్‌పూర్‌లో ..జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్


టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో ..


హన్మాజీపేట్‌లో ..

## గాంధీ బాటలో అందరూ నడవాలి



మద్నూర్(జుక్కల్): జాతిపిత మహాత్మా గాంధీ బాటలో అందరూ నడవాలని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ వల్లే దేశానికి స్వాతంత్ర్యం త్వరగా వచ్చిందని సింధే అన్నారు. నేటి యువత గాంధీ అడుగు జాడల్లో పయనించాలన్నారు.


గాంధారిలో..జెడ్పీటీసీ, సర్పంచ్

## రోగులకు పండ్ల పంపిణీ



గాంధారి(ఎల్లారెడ్డి): జాతిపిత మహాత్మా గాంధీ, దివంగత భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాల(గాంధారి) 1993–94 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సోమవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఓ రోగికి ఆర్థిక సహాయం కూడా అందించారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ప్రతే ఏటా వినాయక నిమజ్జనం రోజు అన్నదానం దానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## గాంధీ కన్న కలలను సాకారం చేద్దాం

బాన్సువాడ: జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేద్దామని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని బాన్సువాడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు గాంధీజీ బాటలోనే నడవాలని అన్నారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, ముదిరెడ్డి విఠల్‌రెడ్డి, పాత బాలకృష్ణ ఉన్నారు.


నివాళులర్పిస్తున్న స్పీకర్ పోచారం

## క్లుప్తంగా

### కాంగ్రెస్‌లో చేరికలు



బాన్సువాడ రూరల్: గోపాల్‌నాయక్ తండాకు చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి టీపీసీసీ సభ్యులు కాసుల బాలరాజు, కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు ఖాలెక్, కొండమీది రాములు, కేతావత్ రూప్‌సింగ్, చందర్, తదితరులు ఉన్నారు.

### జాతీయ హాకీ పోటీలకు ఫరీదుపేటవాసి ఎంపిక

మాచారెడ్డి: జాతీయ హాకీ సౌత్ జోన్ ప్రథమ మహిళా విభాగం పోటీలకు పాల్వంచ మండలం ఫరీదుపేట గ్రామానికి చెందిన తగిరంచ శ్రావ్య ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీలలో అండర్–14 విభాగంలో శ్రావ్యను ఎంపిక చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఫరీదుపేట ఉద్యోగులు, వృత్తి నిపుణుల సంఘం ఆధ్వర్యంలో శ్రావ్యను సన్మానించారు. వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి ఉన్నారు.

### ఎండీఎం నిర్వాహకుల ర్యాలీ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో ఎండీఎం నిర్వాహకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తహసీల్ కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని వారు కోరారు. సాయిలు, చక్రపాణి ఉన్నారు.

### గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

సదాశివనగర్(ఎల్లారెడ్డి): తిర్మన్‌పల్లిలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీడీసీ అధ్యక్షుడిగా మార భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొత్తొల్ల రాజయ్య, నీరడి సాయిలు, కార్యదర్శిగా శివశెట్టి సంతోష్, నామాల శంకర్, కోశాధికారిగా నారెడ్డి భూంరెడ్డి, పెద్ద భైరయ్య, సలహాదారులుగా భాస్కర్, జిన్న మధు, సంతోష్, రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి



దోమకొండ: డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా చూడాలని గ్రామసభలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులను కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ అంజలి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

### తెలంగాణ రాష్ట్ర బిషప్ కౌన్సిల్ సభ్యుడిగా దాస్ ఎల్లం

దోమకొండ: తెలంగాణ స్టేట్ బిషప్ కౌన్సిల్ సభ్యుడిగా దోమకొండకు చెందిన చర్చి నిర్వాహకులు దాస్‌ఎల్లం ఎంపికయ్యారు. ఈ మేరకు ఖమ్మంలో సోమవారం జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బిషప్‌ల సమావేశంలో తనను ఎంపిక చేసినట్లు ఆయన విలేకరులతో తెలిపారు. రెండు రాష్ట్రాల నుంచి 35 మంది బిషప్‌లు సమావేశానికి హాజరుకాగా, తనను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎంపిక చేశారని వివరించారు. బిషప్‌లకు గౌరవ వేతనం, క్రైస్తవ బంధు కింద రూ.లక్ష ఇవ్వాలన్నారు.

### తాడ్వాయిలో స్వచ్ఛ భారత్

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాలు, రోడ్లకిరువైపులా, ప్రధాన వీధులలో ఉన్నపిచ్చి మొక్కలు, చెత్త, చెదారాన్ని శుభ్రం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మొక్కలను సంరక్షించాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): హరితవనాలలో నాటిన మొక్కల సంరక్షణకు తగుచర్యలు చేపట్టాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో రఘు సూచించారు. ధర్మారెడ్డి శివారులో గల హరితవనాలను సోమవారం ఆయన సందర్శించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని పోయించాలని ఆయన సూచించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ శ్రీధర్ గౌడ్ ఉన్నారు.

### బోరు పనులు ప్రారంభం

కామారెడ్డి టౌన్: పట్టణంలోని 46వ వార్డులో ఆరెకటిక సంఘం భవనం కాలనీలో నీటి ఎద్దడి తీర్చేందుకు మున్సిపల్ నిధులతో సోమవారం ఆ వార్డు కౌన్సిలర్ కోయల్‌కర్ కన్నయ్య బోరు మోటార్ పనులను ప్రారంభించారు. వార్డులో నీటి ఎద్దడి తీర్చేందుకు పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి

బాన్సువాడ: నేడు నిజామాబాద్‌లో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు. సోమవారం బాన్సువాడలో ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి అత్యధిక నిధులు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మోదీ తెలంగాణలో గిరిజన యునివర్సిటీని, పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు చిదరి సాయిలు, లక్ష్మీనారాయణ, కొత్తకొండ భాస్కర్, శ్రీనివాస్, శేఖర్, కోనాల గంగారెడ్డి, కొండని గంగారాం ఉన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప

## కొనసాగుతున్న ఈ- పంచాయతీ టెక్నికల్ ఉద్యోగుల సమ్మె

కామారెడ్డి టౌన్: తమ డిమాండ్లను పరిష్కరించాలని పంచాయతీ శాఖ ఈ–పంచాయితీ టెక్నికల్ విభాగం ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పేస్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేయాలని, మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.


సమ్మెలో కూర్చున్న టెక్నికల్ ఉద్యోగులు

## సీరత్ నబీ సభను విజయవంతం చేయండి

బాన్సువాడ రూరల్: మహ్మద్ ప్రవక్త జన్మదిన పక్షోత్సవాల్లో భాగంగా ఈ నెల 7న కొయ్యగుట్ట వద్ద గల మదర్సా వద్ద సీరత్ నబీ పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముఫ్తీ ఉమర్ బిన్ ఈసా తెలిపారు. ఈ మేరకు మదర్సా అబ్దుల్లా బిన్ అబ్బాస్‌తో కలిసి సోమవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బహిరంగ సభకు కర్ణాటక నుంచి జమైతుల్ ఉలేమా హింద్ ప్రతినిధి మౌలానా పీఎం ముజమ్మిల్, గులాం యజ్దాని విచ్చేసి ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొంటారన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

## పేదలందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

బాన్సువాడ: అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అందజేయాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 ఏళ్లుగా ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, దీంతో చాలా మంది పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. నాయకులు గోపాల్, శంకర్, లక్ష్మణ్, ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ తిరుపయ్య

భిక్కనూరు : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని భిక్కనూరు సీఐ తిరుపయ్య అన్నారు. సోమవారం భిక్కనూరు పోలీసు స్టేషన్లో ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆదేశించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ఎస్సై సాయికుమార్ ఉన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ పెంచినందుకు ధన్యవాదాలు

కామారెడ్డి రూరల్: రేషన్ డీలర్ల కమీషన్‌ను పెంచుతూ జీవో జారీ చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో సోమవారం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లద్దూరి లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ... క్వింటాలు బియ్యానికి రూ. 70 రూపాయల కమీషన్ ఉండగా దాన్ని రూ.140కి పెంచడంతో ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. తమకు అడగగానే కమిషన్ పెంచిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. సంఘం నాయకులు గౌరిశెట్టి రాజు, నాగం సురేందర్, పరిగి జనార్దన్ రెడ్డి, తదితరులున్నారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

## అభివృద్ధి పనులకు పెద్ద పీట

- జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్(జుక్కల్): అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారని జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. సోమవారం పెద్దకొడప్‌గల్ మండలంలోని పెద్దదేవిసింగ్ తండాలో మన ఊరు–మనబడి, బూర్గుపల్లి– దేవిసింగ్‌తండాలో బీటీరోడ్డు, వడ్లంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ..తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ చంద్రబాగ, సొసైటీ చైర్మన్లు వాజిద్‌అలీ, హన్మంత్‌రెడ్డి, తదితరులున్నారు.


శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్

## కేటీఆర్ సభను జయప్రదం చేయండి

బాన్సువాడ: ఈ నెల 4న మంత్రి కేటీఆర్ బాన్సువాడకు వస్తున్నారని, కేటీఆర్ సభను విజయవంతం చేయాలని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన బాన్సువాడలో ఏర్పాట్లను పరిశీలించారు. బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన మల్టీ జనరేషన్ పార్కు, చిల్డ్రన్ పార్కు, ట్రాఫిక్ సిగ్నల్, మున్సిపల్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం భవనాలను మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం వీక్లీ మార్కెట్‌లో నిర్వహించే బహిరంగ సభ ఉంటుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, జుబేర్ ఉన్నారు.



## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

తాడ్వాయి(ఎల్లారెడ్డి): నందివాడ, బ్రహ్మాజీవాడి గ్రామాలకు చెందిన ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి మాట్లాడుతూ..రెండు గ్రామాల నుంచి 150 మంది కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారని తెలిపారు.

**ఎల్‌వోసీ చెక్కుల పంపిణీ**

ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సోమవారం ఎల్‌వోసీ చెక్కులను పంపిణీ చేశారు. ఎక్కపల్లి తాండాకు చెందిన శివరాంకు రూ.రెండున్నర లక్షలు, మోతెకు చెందిన ఎలిజబెత్‌కు రూ.లక్ష, కోమటిపల్లికి చెందిన సాయిలు మృతి చెందడంతో రూ.2 లక్షలు, నల్లమడుగుకు చెందిన రమేష్‌కు రూ.2 లక్షల ఎల్‌వోసీ చెక్కులను అందించారు.

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వజ్జపల్లి గ్రామస్తులు**

సదాశివనగర్(ఎల్లారెడ్డి): వజ్జపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వజ్జపల్లి అభివృద్ధికి రూ.30లక్షలు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నందివాడ, బ్రహ్మాజీవాడి గ్రామస్తులు

## సమాచారం..

**■ నేడు రెండు గ్రామాల్లో విప్ గంప పర్యటన**

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్, ఇసన్నపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబచ్చగారి నర్సింహారెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలను ఆయన కోరారు.

**■ తాడ్వాయి మండలానికి ఎమ్మెల్యే రాక**

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండలానికి మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ విచ్చేయనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు తెలిపారు. 16 గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.